కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

బండ్లగూడ: తెలంగాణలో సన్న బియ్యం.. సన్న బియ్యం అంటూ కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త రేషన్ కార్డుల మంజూరు సంగతి ఏమైందో చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎన్ని కొత్త రేషన్ కార్డులు జారీ చేశారో చెప్పే పరిస్థితి పాలకుల్లో లేదన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేదాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. కేవలం బీసీల కోసమే ఆయన పోరాడలేదని.. అందరి కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియం వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంత్యోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న జయంత్యోత్సవ కార్యక్రమానికి కుల, మతాలకు అతీతంగా అందరూ హాజరు కావాలని కోరారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

తొండుపల్లిలో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం



ప్రారంభించిన అంబలికేంద్రం

శంషాబాద్: శంషాబాద్ పట్టణంలోని తొండుపల్లిలో ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ అంజయ్యగౌడ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ అంబలి కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వేసవిలో దాహార్తి తీర్చడంతో పాటు ఆకలిని తగ్గించేందుకు అంబలి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మాజీ కౌన్సిలర్ పొరెపల్లి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు రాజ్‌కుమార్‌గౌడ్, కొండ ప్రవీణ్‌గౌడ్, పరమేష్‌గౌడ్, రాములు, సుధాకర్, శేఖర్‌గౌడ్, కరుణాకర్‌గౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వరంగల్ సభను విజయవంతం చేద్దాం

అత్తాపూర్: అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నేతలు కొలన్ సుభాష్‌రెడ్డి, జాలిగం చిత్తారీ, అప్పారెడ్డి ముఖేష్, పుప్పాల లక్ష్మణ్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ అత్తాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. ర్యాలీగా సభకు బయలుదేరి రజతోత్సవ సభలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నేతలు శైలేష్, నరేందర్‌రెడ్డి, చరణ్‌సింగ్, రాముయాదవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాజేంద్రనగర్: రిటైర్డ్ ఉద్యోగు సంఘటితంగా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కిస్మత్‌పూర్ శాఖ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిశారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన శయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధ్యక్షుడు జి.రామచంద్రరావు, గౌరవాధ్యక్షులు ఎ.సత్తయ్య గౌడ్, ఎం.దశరథ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎ.రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.విఠలయ్య ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి ఎం.భగవాన్‌దాస్, కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్.స్వామి, కోశాధికారి సి.హెచ్.వి.మధుసూదన్‌రావు, ఉప కోశాధికారి కె.సత్తయ్యయాదవ్, కార్యవర్గ సభ్యులు ఎ.నారాయణరెడ్డి, కె.అనంతయ్య, అశోక్‌రెడ్డి, సి.దశరథ్, కేశవ రెడ్డి, అడ్వైజర్లు ఎం.సత్తయ్య ముదిరాజ్, కె.పాండుగౌడ్, బి.పాపయ్యయాదవ్, జి.గోపాల్‌రావు, డి.మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పడగ నీడలో శంషాబాద్

- ఇష్టానుసారంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
- వాడవాడలా పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
- నిషేధం అమలులో అధికారుల అలసత్వం



నర్ఖూడ వద్ద రహదారి పక్కన డంప్ చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

శంషాబాద్ రూరల్: అగ్గి పెట్టె.. సబ్బు బిళ్ల మొదలు కొని పండ్లు, కూరగాయాలు సైతం ఇంటికి తీసుకు రావాలంటే ప్లాస్టిక్ బ్యాగు కావాల్సిందే.. పర్యావరణానికి జరుగుతున్న హాని.. ఆరోగ్యంపై చూపే చెడు ప్రభావాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. అరికట్టాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు. శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది.

ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే...

జనాల్లో నెలకొన్న నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఏ మూలన చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. వస్తువులను ప్లాస్టిక్ కవర్లలో ఇంటికి తీసుకొచ్చిన తర్వాత.. కవర్లను వీధుల్లో పారేస్తున్నారు. పంచాయతీల నుంచి సేకరించే చెత్తలో 90 శాతం పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి.

రోడ్ల పక్కన డంపింగ్...

అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారుల వెంబడి ప్లాస్టిక్ చెత్తను పారేస్తున్నారు. దీంతో రహదారుల పక్కన ఖాళీ స్థలాలు కాస్తా ప్లాస్టిక్ చెత్త డంపింగ్ యార్డులా మారిపోతున్నాయి. ఇళ్ల వద్ద చిన్నపాటి శుభకార్యం జరిగినా.. అక్కడ వినియోగించే ప్లాస్టిక్ వస్తువులతో చెత్త పేరుకుపోతుంది. గ్లాసులు, కప్పులు, చెంచాలు.. ఇలా అన్ని రకాల వస్తువులను ప్లాస్టిక్‌తో చేసిన వాటినే వినియోగిస్తున్నారు. వీటిని జనాలు రోడ్ల పక్కన పారేసి వెళ్తున్నారు.

- శంషాబాద్-షాబాద్ రహదారికి ఇరువైపులా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. ఆయా గ్రామాల శివారు ప్రాంతాలు, నర్ఖూడ గ్రామం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి.
- కొన్ని సందర్భాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. అందులో నుంచి వెలువడే కాలుష్యం గాల్లో కలిసిపోయి.. సమీప ప్రాంతాల వారు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు.
- గ్రామాల్లోని చెత్త డంపింగ్ యార్డుల్లో నిల్వ చేసిన వ్యర్థాల్లో ఎక్కువ భాగం ప్లాస్టిక్ కవర్లే ఉంటున్నాయి. ఈ చెత్తను సైతం కాల్చి వేస్తుండటంతో వాయు కాలుష్య తీవ్రంగా పెరిగిపోతుంది.
- చెత్తను వరద కాలువలు, చెరువులు, కుంటల్లోని నీటి గుంతల్లో పారేస్తున్నారు. దీని కారణంగా వరద కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఇక చెరువు, కుంటల్లోని నీరు కలుషితమయ్యే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.
- కొంత మంది అవగాహన రాహిత్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలను పంట పొలాల్లో కుప్పలుగా పారేస్తున్నారు. గాలికి ప్లాస్టిక్ సమీప పొలాల్లోకి వెళ్లి భూసారంపై చెడు ప్రభావం చూపుతుంది. పొలాల్లోని మట్టిలో కలిసిన ప్లాస్టిక్ కరిగిపోవడానికి ఏళ్ల కాలం పడుతుంది. దీంతో పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతున్నా రైతులకు అవగాహన కొరవడింది.

తీసుకోవాల్సిన చర్యలు...

- నిర్ణీత మందం కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి. ఇందుకు అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలను కఠినంగా అమలు చేయాలి.
- ఎక్కడైనా బయటకు వెళ్లేటప్పుడు ఇంటి నుంచే బ్యాగు తీసుకెళ్లాలి. జనపనార, బట్టతో తయారు చేసిన సంచులను మాత్రమే వినియోగించాలి.
- తప్పనిసరి పరిస్థితుల్లో ప్లాస్టిక్ సంచులను వాడితే.. వాటిని ఇష్టానుసారంగా పారేయకుండా చెత్త బుట్టలో వేయాలి. వీటిని ప్రజలు పాటిస్తూనే... అధికారులు సైతం నిషేధాన్ని పటిష్టంగా అమలు చేస్తే ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన సాధ్యమే అని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు.

ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలి

- అలకాపూర్ గేటెడ్ కమ్యూనిటీల్లో నీటి ఎద్దడి
- పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన గేటెడ్ కమ్యూనిటీల నాయకులు

మణికొండ: వేసవిలో ఎండలు పెరిగిపోవటంతో బోర్లు వట్టిపోయి నీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని, జలమండలి వారితో ట్యాంకర్ల నీటిని సరఫరా చేయించాలని గ్రేటర్ అలకాపూర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గార్వా) నాయకులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను కోరారు. బుధవారం ఆయనను తన నివాసంలో కలిసి గేటెడ్ కమ్యూనిటీలలో ఉన్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాల్‌రెడ్డి మాట్లాడుతూ... అలకాపూర్ టౌన్‌షిప్ పక్కనే ఉన్న నెక్నాంపూర్ చిన్నచెరువులో గుర్రపుడెక్క పెరిగి పోవటంతో దోమలు విపరీతంగా వృద్ధి చెందాయన్నారు. గుర్రపు డెక్కను తొలగించటం, టౌన్‌షిప్ మురుగునీరు చెరువులో కలవకుండా పక్క నుంచి మూసీ నదిలోకి పోయేలా పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. దాంతో అనేక సమస్యలు దూరం అవుతాయని, ఇరిగేషన్ వారు చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. వర్షపు నీరు చెరువులోకి చేరేలా అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషన్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారన్నారు. కార్యక్రమంలో గార్వా నాయకులు పాల్గొన్నారు.

'ఎర్లీబర్డ్'ను సద్వినియోగం చేసుకోండి

రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ డాక్టర్ రవికుమార్



ఆస్తిపన్ను చెల్లిస్తున్న ప్రజలు

రాజేంద్రనగర్: జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్కిల్ ఉప కమిషనర్ డాక్టర్ రవికుమార్ కోరారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ ఇస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నుతో ఈ 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఆస్తిపన్ను చెల్లించి రాయితీ పొందాలన్నారు.

రూ. 4 కోట్ల పన్ను వసూలు...

ఎర్లీ బర్డ్ ద్వారా బుధవారం సాయంత్రానికి రూ. 4 కోట్లమేర ఆస్తిపన్నును వసూలైందని ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఉన్నతాధికారులు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 25 కోట్లు వసూలు చేయాలని టార్గెట్ పెట్టారన్నారు. అందుకు అనుగుణంగా రోజువారీ టార్గెట్‌ను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా టార్గెట్‌ను పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు ప్రజలు సైతం సహకరించాలని కోరారు.

ఆన్‌లైన్‌లోనూ చెల్లించొచ్చు...

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారులు తమ ఆస్తి పన్నును ఆన్‌లైన్‌ల ద్వారా చెల్లించవచ్చని ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా లేదా తమ ఇంటి వద్దకు వచ్చే బిల్లు కలెక్టర్లు తదితరులకు చెల్లించాలన్నారు. ప్రస్తుతం సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆయా కౌంటర్లలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఆస్తిపన్ను చెల్లించవచ్చన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ: వేసవిలో ప్రజలకు నీటి కష్టాలు లేకుండా పకడ్బందీగా ముందుకు సాగుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ... వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అన్ని కాలనీలకు నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌లతో ఈ సమస్య మరింత త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలపై కఠిన చర్యలు తథ్యం

రాజేంద్రనగర్ ఎంఈవో శంకర్‌రాథోడ్



అత్తాపూర్: రాజేంద్రనగర్ మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే ఆయా విద్యా సంస్థల యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి శంకర్‌రాథోడ్ హెచ్చరించారు. కొన్ని పాఠశాలలు తమ పాఠశాల పేరు చివర్లో ఏదో ఒక తోకను తగిలించుకున్నారని వాటిని వెంటనే తొలగించాలన్నారు. కొందరు సీబీఎస్ఈ పేరుతోనూ చిన్నారుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన బోర్డులను వెంటనే తొలగించాలన్నారు. అనుమతులు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పవద్దని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఎంఈవో సూచించారు. సీబీఎస్ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు కేవలం 11 మాత్రమే ఉన్నాయన్నారు. అవి భారతీయ విద్యా భవన్, మహేష్ విద్యాభవన్, గ్రీన్ విచ్ అకాడమీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సాలిటాట్ స్కూల్, బిడ్జి హై స్కూల్, ఎడిఫై స్కూల్, గేట్‌వే, లోటస్ నేషనల్ స్కూల్, ఓలీవ్ మౌంట్ స్కూల్, కేంద్రీయ విద్యాలయంకు మాత్రమే సీబీఎస్ఈ అనుమతులు ఉన్నాయన్నారు. పాఠశాలలు మిగిలిన పాఠశాలలు అన్నీ కూడా స్టేట్ సిలబస్ సంబంధించినవే అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించాలన్నారు. అదే విధంగా ఏ పాఠశాలలో కూడా స్టేషనరీ ఐటమ్స్ విక్రయించేందుకు వీలు లేదని ఆయన స్పష్టం చేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఆయా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా
- సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



రాజేంద్రనగర్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధనేతర సిబ్బందితో పాటు టైమ్ స్కేల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో బుధవారం జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రితోపాటు వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అధికారిక) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమోషన్లు కల్పించాలని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లందరికీ 12, 18, 24వ సంవత్సరాలకు ఇవ్వాల్సిన స్కేల్‌ల ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో గ్యాట్యూటీగా రూ. 3 లక్షలు ఇచ్చేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అదే సమయంలో కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలను వారి కుటుంబ సభ్యులకు ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీలో పని చేస్తున్న అన్ని క్యాడర్ల వారికి ప్రమోషన్లు, రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ ఇన్సూరెన్స్ కోసం ఒక్కొక్క ఉద్యోగికి రూ. 16 వేల చొప్పున ఇస్తే మిగతా మొత్తాన్ని కలుపుకొని మేము చేసుకుంటామన్నారు. 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ లేబర్లకు టైం స్కేల్ ఉద్యోగాలను ఇవ్వాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను ప్రకటిస్తూ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. యూనియన్ ఎన్నికల కోసం ఈ నెల 11న ఎలక్షన్ ఆఫీసర్లతో సమావేశం కానున్నట్లు ఆయన వెల్లడించారు. అదే రోజు ఎన్నికల అధికారులు ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్నారు. టీఎన్జీఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్, రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కరణం యాదయ్య ముదిరాజ్, ఎం.ఎ.నయీమ్, జి.అంజయ్య గౌడ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్.జయరాం, వి.యాదిగిరి, ఎస్.కె.నజీర్, పరమేశ్వర్, రవీందర్‌రెడ్డి, సులోచన, సుమలత, సునీత, రమేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం విధానాలతో దళితుల అభ్యున్నతికి విఘాతం

శంషాబాద్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు దళితుల అభ్యున్నతికి విఘాతం కల్గించేవిగా ఉన్నాయని పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ ఆరోపించారు. బుధవారం ఆయన శంషాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ... గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఏఐసీసీ జాతీయ సమావేశానికి తాను హాజరయ్యానని తెలిపారు. తెలంగాణలో దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ చేస్తున్న కృషిని వివిధ పథకాలను ఆయన నేతలతో పంచుకున్నామని తెలిపారు. కేంద్ర సర్కారు విధానాలు దళితుల పురోభివృద్ధికి అడ్డుకట్టవేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. పీసీసీ ఎస్సీ సెల్ విభాగం తరఫున తాను హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం నేతలు పాల్గొన్నారు.

సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తాచాటిన సాంసంగ్



ద్వితీయ స్థానంలో నిలిచిన సాంసంగ్

రాజేంద్రనగర్: తమిళనాడు కోయంబత్తూర్‌లో జరుగుతున్న ఐసీఏఆర్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్‌లో జరుగుతున్న షార్ట్‌పుట్ పోటీల్లో రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్‌లో పని చేస్తున్న సాంసంగ్ ద్వితీయ స్థానంలో నిలిచి సత్తాచాటారు. ఈ నేపథ్యంలో బుధవారం సాంసంగ్‌కు ఐసీఏఆర్ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కేంద్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న అడికే జనార్ధన్

మైలార్‌దేవ్‌పల్లి: ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నేత అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్ అధ్యక్షతన డివిజన్ క్రియాశీలక సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాములుయాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాలు త్రిబుల్ తలాక్, 370 ఆర్టికల్, పార్లమెంట్‌లో విజయం సాధించిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తదితర వాటిపై చర్చించారు. అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణుకలు పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నేతలు జోగి రవి, బుచ్చిరెడ్డి, జగన్, సంతోష్‌గౌడ్, సి.హెచ్.వెంకటరమణగుప్తా, నర్సిరెడ్డి, వల్లూరి శ్రీనివాస్, వినయ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, బొల్ల రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, మన్మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గూడూరి అంజి, ఉడుత లక్ష్మి, అరుణ్, సచిన్, శంకర్‌రెడ్డి, బండి నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలను తగ్గించాలని రాస్తారోకో



కాళీమందర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న సీపీఎం నేతలు

బండ్లగూడ: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.జగదీష్ డిమాండ్ చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీమందిర్ చౌరస్తాలో సీపీఎం మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో చౌరస్తాలో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలలతో సామాన్య జనం పౌష్టికాహారానికి దూరం అవుతున్నారన్నారు. అభివృద్ధి ముసుగులో భారం మోపాలని చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా ఉద్యమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యుడు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని అధికారంలోకి తేవాలి

పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి



మణికొండలో సమావేశమైన బీజేపీ క్రియాశీల సభ్యులు

మణికొండ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి, క్రమశిక్షణతో పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మణికొండలోని పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారమే ఎజెండాగా పనిచేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయ్యిందని ఆరోపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.అంజన్ కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బి.రవికాంత్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సి.బీరప్ప, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఇందిర, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జె.సిద్దప్ప, జె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్‌లో...

అత్తాపూర్: బీజేపీ అత్తాపూర్ డివిజన్ క్రియాశీల సభ్యుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో అంజన్‌కుమార్, మల్లారెడ్డి, వై.శ్రీధర్, ఎం.కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్, కె.సుధాకర్, ఆర్.రాజశేఖర్, ఎస్.రమేష్, జయానందరెడ్డి, విజయ్‌కుమార్, బాల్‌రెడ్డి, కిరణ్, కిట్టు, జగన్, వెంకట్‌రెడ్డి, శశికాంత్‌శర్మ, విజయ, స్వామి, ముఖేష్, రాజుపైల్వాన్, సరితారెడ్డి, గాయత్రి, అనురాధ, విజయశేఖర్‌శెట్టి, విశాల్‌శర్మ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ డివిజన్‌లో...

రాజేంద్రనగర్: బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ సమావేశాన్ని పార్టీ డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు అధ్యక్షతన బుధవారం పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశాన్ని ఉప్పర్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ నెల 15 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ వై.శ్రీధర్, బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి బొక్క బాల్‌రెడ్డి, వేముల మల్లేష్, కె.హరికిషన్ జి, కోరని క్రాంతి, ఎస్.విట్టల్, కీర్తి, శ్రీను, బండారి బాలకృష్ణ, గౌనె శ్రీకాంత్ రెడ్డి, కె.మల్లేష్‌చారి, ఆర్.రాకేశ్ గౌడ్, యు.పవన్ తదితరులు పాల్గొన్నారు.